1St Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 133
గురువారం 21 మే 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.




## ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించండి

**బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**కర్నూలు, ఏఎస్ఆర్ జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెడతాం**

**డీఈవోలు, ఏపీసీలతో సమీక్షా సమావేశంలో మంత్రి లోకేశ్**

**ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా అధికారులు**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 20)**

్ృషిచేయాలి, ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సచివాలయంలో డీఈవోలు, ఏపీసీలతో మంత్రి సమీక్షించారు. కాకినాడ జిల్లాలో అప్పర్ ప్రైమరీ స్కూల్స్ లో స్టూడెంట్, టీచర్ యావరేజ్ అటెండెన్స్ తక్కువగా ఉంది. దీనిపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. బేసిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, పదో తరగతి పరీక్షా ఫలితాలు, మధ్యాహ్న భోజనం వినియోగంలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. అపార్ ఐడీ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచారని మంత్రి ప్రశంసించారు.కాకినాడ డీఈవో పి.రమేష్ స్పందిస్తూ, జిల్లాలో 3,665 మంది డ్రాపౌట్స్ ఉన్నారని, ఎన్ రోల్ కానివారు 14,840 మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు అసలు ఎన్‌రోల్ కానివారిపై దృష్టిసారించామని చెప్పారు. పలు మండలాల్లో సూడెంట్స్ అటెండెన్స్ తక్కువగా ఉండటంపై తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకువస్తున్నట్లు వివరించారు. పదో తరగతి పరీక్షల్లో ఈ ఏడాది 80.47శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. 500కు పైగా మార్కులు సాధించిన వారు 2,789 మంది ఉన్నారని తెలిపారు.

**ప్రతి విద్యార్థిని ట్రాక్ చేయాలి :** ప్రకాశం జిల్లాలో విద్యార్థుల డ్రాపౌట్స్ పై మంత్రి లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. వలస వెళ్లే వారిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పాఠశాలకు సెలవుల అనంతరం విద్యార్థులు ఏ ప్రాంతానికి వెళ్లినా వారి చదువు కొనసాగేలా ట్రాక్ చేయాలని ఆదేశించారు. సీజనల్ హాస్టల్స్ ను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో స్టూడెంట్, టీచర్ అటెండెన్స్ తక్కువగా ఉందని, లీప్ యాప్ లో టీచర్ అటెండెన్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్టూడెంట్, టీచర్ రేషియోపైనా దృష్టిసారించాలన్నారు. ప్రకాశం జిల్లా డీఈవో సీవీ రేణుక స్పందిస్తూ.. ఈ ఏడాది జిల్లాలో పది శాతం ఎన్ రోల్ మెంట్ పెరిగిందని చెప్పారు. పాఠశాలలకు సెలవుల అనంతరం వ్యవసాయ పనుల్లో పడి విద్యార్థుల హాజరు నమోదు తక్కువగా ఉంటోందని వివరించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యార్థులకు ఉచితంగా సైకిళు పంపిణీ చేశారని, పదో తరగతి టాపర్లను సన్మానించారని తెలిపారు. వచ్చే ఏడాది మరింత ఉత్తమ ఫలితాలు సాధిస్తామని చెప్పారు. ▶మిగతా 2లో



## 'చిన్ననాటి రోజులు గుర్తొచ్చాయ్'..

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 20)**

చిత్తూరు జిల్లా కుప్పం పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు.. మార్గంమధ్యలో రోడ్డుపక్కన ఆగి తాటిముంజలు తిన్నారు. కుప్పంలో ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరకు వెళ్లి పట్టువస్త్రాలు సమర్పించిన తర్వాత తిరుగు ప్రయాణంలో తంజమ్మకొట్టాలు వద్ద కల్లు గీత కార్మికులు తాటి ముంజలు తీస్తుండటాన్ని గమనించి ఆగారు. దీనికి సంబంధించిన ఫొటోలను చంద్రబాబు, భువనేశ్వరి సోషల్ మీడియాలో షేర్ చేశారు."కల్తీ లేదు.. కార్బైడ్ లేదు. పురుగు మందుల గోల లేదు. మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజలు రోడ్డు పక్క ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది. మన గ్రామీణ ఆహార ఉత్పత్తులకు మించింది ఏముంటుంది!"అని చంద్రబాబు పేర్కొన్నారు. "తాజా తాటి ముంజలను రుచి చూశాం. చిన్ననాటి రోజులు గుర్తొచ్చాయ్. కల్లుగీత కార్మికులతో కాసేపు మాట్లాడి వారి వృత్తి సమస్యలు, కుటుంబ పరిస్థితులను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు" అని భువనేశ్వరి తెలిపారు.

## ఈ నెల 27, 28 తేదీల్లో 'హైబ్రిడ్' పద్ధతిలో టీడీపీ మహానాడు: సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 20)**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'మహానాడు' ఈనెల 27, 28 తేదీల్లో మంగళగిరి లోని పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగా 'హైబ్రిడ్' (వర్చువల్ ఒ ఫిజికల్) పద్ధతిలో జరగబోతోందని టీడీపీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రకటించారు. పార్టీ స్థాపించి నప్పటి నుండి ఇప్పటివరకు 37 మహానాడులు విజయవంతంగా జరిగాయని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రెస్ మీట్‌లో మాట్లాడు తూ, మొదట ఈ మహానాడును నెల్లూరులో భారీ ఎత్తున నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేశామని, నెల్లూరులో జరిగి ఉంటే దాదాపు 7 వేల బస్సులు, వేలాది కార్లు, ట్రక్కులు వచ్చేవని అన్నారు. అయితే, అంతర్జాతీయ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో వాహనాల సంఖ్యను ▶మిగతా 2లో

## ఇక బయోమెట్రిక్ అక్కర్లేదు.. రేషన్ పంపిణీపై మంత్రి నాదెండ్ల కీలక ప్రకటన

**ఏపీలో రేషన్ పంపిణీకి డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) విధానం అమలు**

**విజయవాడ, విశాఖపట్నంలలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 20)**

ఏపీలో రేషన్ పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వం కీలకమైన మార్పులకు శ్రీకారం చుట్టనుంది. ఇప్పటివరకు ఉన్న విధానానికి భిన్నంగా, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) ద్వారా సరుకులు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల



శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ అయిన అనంతరం ఆయన ఈ వివరాలు వెల్లడించారు. గుజరాత్‌లోని నాలుగు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ▶ 2లో

## ఇన్నాళ్లూ అణగదొక్కారు.. ఇప్పుడైనా దళితులను ఎదగనివ్వండి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 20)**

'ఇన్నాళ్లూ మమ్మల్ని అణగదొక్కారు.. ఇప్పుడైనా దళితులను ఎదగనివ్వండి' అని చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే థామస్ వ్యాఖ్యానించారు. 'మట్టి అక్రమరవాణా నా నియోజకవర్గంలోనే జరుగుతోందా? చంద్రగిరి, నగరిలోనూ తరలుతోంది కదా?' అని ప్రశ్నించారు. శాసనసభ్యులకు కొన్ని ప్రైవేటు సర్వే




సంస్థలు ర్యాంకులు ఇస్తున్నాయని.. వారికి రూ.5లక్షలు ముట్టజెబితే మంచిర్యాంకు ఇస్తారని థామస్ పేర్కొన్నారు. గంగాధరనెల్లూరులో 30 ఏళ్లుగా తెదేపా గెలవలేదని.. తనపై, చంద్రబాబు, లోకేశ్‌పై నమ్మకంతోనే ఓటర్లు పట్టం కట్టారని తెలిపారు. చిత్తూరులోని తెదేపా కార్యాలయంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌తో ▶మిగతా 2లో

## నక్సలిజాన్ని అంతం చేయడంలో భాజపాయేతర ప్రభుత్వాలూ సహకరించాయ్



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 20)**

భద్రతా బలగాల ధైర్య సాహసాలు, త్యాగాలతోనే ఈ ఏడాది మార్చి 31 కంటే ముందే దేశం నుంచి నక్సలిజాన్ని పారదోలామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. నక్సలిజాన్ని అంతం చేసే చర్యలకు భాజపాయేతర రాష్ట్ర ప్రభుత్వాలూ సహకరించాయని వెల్లడించారు. ఈ విషయాన్ని చెప్పడానికి తానేమీ సంకోచించడం లేదని స్పష్టం చేశారు. అయితే గతంలో ఛత్తీస్‌గఢ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం సహాయం చేయలేదని తెలిపారు. మంగళవారం ఆయన ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. నక్సల్స్ రహిత దేశం లక్ష్య సాధనలో కొన్ని తేదీలకు ఎంతో ప్రాధాన్యముందని వెల్లడించారు. '2023 డిసెంబరు 13న ఛత్తీస్‌గఢ్‌లో భాజపా ప్రభుత్వం ప్రమాణ ▶మిగతా 2లో

## శ్రీశ్రీ రవిశంకర్ గొప్ప మానవతావాది



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 20)**

'ఆర్ట్ ఆఫ్ లివింగ్' వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ ఆధ్యాత్మిక నాయకుడే కాదు.. గొప్ప మానవతావాది అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బెంగళూరులో నిర్వహించిన ఆ సంస్థ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "జాతి నిర్మాణానికి తోడ్పడుతున్న శ్రీశ్రీ రవిశంకర్‌కు ధన్యవాదాలు. సామరస్య సందేశం చేరవేతతో పాటు ఆధునిక భారత్‌కు ఆయన వారధి. అనేక ఖండాల్లో గురుదేవ్ దశాబ్దాలుగా సందేశాలు ఇస్తున్నారు. ఒత్తిడి రహిత జీవితం, హింస లేని సమాజం కోసం ఆయన పాటుపడ్డారు. సమాజంలో నెలకొన్న సంఘర్షణలు, అస్థిరతను పారద్రోలేందుకు కృషి చేశారు. ప్రపంచ దేశాల నుంచి మారుమూల గ్రామాల వరకు అహింస స్థాపనకు పాటుపడ్డారు. 45 ఏళ్ల క్రితం సాధారణ విజన్‌తో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఏర్పడింది. ఈ సంస్థ వార్షికోత్సవంలో పాల్గొనడం గొప్ప గౌరవం. ఇది వ్యక్తిగత, వ్యవస్థ వేడుక కాదు.. మానవత్వ విలువలకు వేడుక.

**ఏపీకి 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' సేవలు కావాలి :** ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాల కారణంగా దేశం ఇబ్బందుల్లో ఉంది. ఎంత కష్టకాలమైనా ఎదుర్కొనే గొప్ప నేత మోదీ ప్రధానిగా ఉన్నారు. ఏపీని టెక్నాలజీ హబ్‌గా రూపొందిస్తున్నాను. ▶మిగతా 2లో

## వైఎస్సార్ పేరు చెప్పి ప్యాలెస్‌లు కట్టారు




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 20)**

వైఎస్సార్ పేరు చెప్పి ప్యాలెస్‌లు కట్టుకొని రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని వైకాపా నేతలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఇంట్లో కూర్చొని బటన్ నొక్కి, పాదయాత్ర చేసినంత మాత్రాన ఆయన వారసులు కారని దుయ్యబట్టారు. విజయవాడలో మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కొంతమంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'వైఎస్సార్ ఆశయాలు, సిద్ధాంతాలను పాటించే వారే ఆయనకు నిజమైన వారసులు. కాంగ్రెస్‌ను బలపరచడం అంటే వైఎస్సార్ ▶మిగతా 2లో

## ప్రధానిపై రాహుల్ విమర్శలు.. తిప్పికొట్టిన భాజపా..



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 20)**

ప్రధాని నరేంద్ర మోదీ ఐరోపా దేశాల పర్యటనలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్థిక సంక్షోభం వల్ల దేశ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రధాని మాత్రం ఇట లీలో చాక్లెట్లు పంచుతూ బిజీగా ఉన్నారని దుయ్యబట్టారు. ఇటువంటి చర్యలు నాయకత్వం అనిపించుకోవని..ఓ జిమ్మిక్కు మాత్రమేనని అన్నారు. ప్రధాని మోదీ పిలుపునిచ్చిన పొదుపు చర్యలను ఆయనే పాటించడం లేదని విమర్శించారు. పశ్చిమాసియా సంక్షోభం ఇలాగే కొనసాగితే దేశంలో గ్యాస్, ఎరువులు, ఇంధనాల సరఫరా పూర్తిగా ఆగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలో భాగంగా ఇటలీ వెళ్లిన మోదీ ▶మిగతా 2లో

## ఫర్టిలైజర్ డీలర్లు, గోడౌన్లపై తనిఖీలు చేపట్టండి

**ఎరువులను పక్కదారి పట్టిస్తున్న వారిపై అచ్చెన్నాయుడు ఆగ్రహం**

**అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**అధికారుల నిర్లక్ష్యంపై కూడా విచారణ జరపాలన్న మంత్రి**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 20)**

ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు అందాల్సిన ఎరువులను పక్కదారి పట్టిస్తూ, ఇతర వ్యవసాయేతర పనులకు తరలించడంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కృత్రిమ ఎరువుల కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలించే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అక్రమ నిల్వలపై నిఘా పెట్టేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫెర్టిలైజర్ డీలర్లు, గోదాములపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు. ఎరువుల పంపిణీలో వ్యవసాయ శాఖ అధికారుల వైపు నుంచి ఏమైనా నిర్లక్ష్యం ఉందా అనే కోణంలోనూ ▶మిగతా 2లో

# ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 20)

ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి వేడుకలను ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా లాయర్ పేట రైతు బజార్ దగ్గర ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్, ఒంగోలు నగర్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, బ్రాహ్మణ పెద్దలు టీవీ శ్రీరామ్‌మూర్తి, శ్రీకాళహస్తి దేవస్థానం సభ్యురాలు కుసుమ కుమారి, ఆదిపూడి శాండిల్య, పొన్నలూరి శ్రీనివాస ఫణి డివిజన్ అధ్యక్షులు రాజేష్ సుజాత, కత్తుల శివశంకర్, వంశీకృష్ణ, మారుతి, వినయ్, తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# రహదారి పరిశుభ్రం







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 20)

స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉలవపాడు గ్రామపంచాయతీ పరిధిలోని హై స్కూల్ సంగం అలగాయపాలెం రోడ్డును జెసిబి, పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. రోడ్డుకు ఇరు వైపులా ఉన్న చెత్తకుప్పలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిఎల్‌పిఓ కె కృష్ణమోహన్, ఎంపిడిఓ సురేష్, డిప్యూటీ ఎంపిడిఓ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి కె వీరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించండి

బాల్యవివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చిత్తూరు జిల్లాలో బాల్య వివాహాల పట్ల మంత్రి నారా లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో జీఎఫ్ఎల్ఎన్ పై దృష్టి సారించాలని ఆదేశించారు. స్టూడెంట్స్ ఫెర్ఫార్మెన్స్ కూడా తక్కువగా ఉందని, ఓవరాల్ ఫెర్ఫార్మెన్స్ లో కూడా చిత్తూరు వెనుకబడి ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. చిత్తూరు డీఈవో కే.రాజేంద్రప్రసాద్ స్పందిస్తూ.. చిత్తూరుకు తమిళనాడు, బెంగళూరు దగ్గరగా ఉండటంతో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. పలుచోట్ల బాల్యవివాహాలు కూడా జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. లీప్ యాప్ డౌన్ లోడ్స్ పై దృష్టికేంద్రీకరిస్తామని చెప్పారు.

ఏఎస్ఆర్ జిల్లాకు అన్ని విధాల అండగా ఉంటాం

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని, ఆ జిల్లాకు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి లోకేశ్ చెప్పారు. హైస్కూల్స్ లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉండటంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో విద్యార్థుల చేరిక తక్కువగా ఉందని, దీనిపైనా దృష్టిపెట్టాలన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాలపై స్పందిస్తూ, అక్కడి విద్యార్థుల్లో కసి ఉందని, వారికి దిశానిర్దేశం చేస్తే అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. డీఈవో కే.రామకృష్ణారావు స్పందిస్తూ.. జిల్లాలో 3,242 మంది డ్రాపౌట్స్ ఉన్నారు. స్టూడెంట్స్ యావరేజ్ అటెండెన్స్ 79.30 శాతం ఉందని, టీచర్ల సరాసరి హాజరు 78.40 శాతంగా ఉందని వివరించారు.

స్లిప్ టెస్ట్ అటెండెన్స్ పై దృష్టిపెట్టాలి

ఏలూరు జిల్లాలో స్లిప్ టెస్ట్ అటెండెన్స్ తక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. టీచర్ అటెండెన్స్ పైనా దృష్టిసారించాలన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఎందుకు వెనుకబడి ఉన్నారని మంత్రి ఆరా తీశారు. కొన్ని మండలాల్లో ఉత్తీర్ణతా శాతంపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ స్పందిస్తూ.. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. టీ టైమ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల పనితీరు గురించి తల్లిదండ్రులకు వివరిస్తున్నట్లు చెప్పారు.

విద్యార్థుల హాజరుపై దృష్టి కేంద్రీకరించాలి

పల్నాడు జిల్లాలో విద్యార్థుల హాజరుపై దృష్టికేంద్రీకరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. టీచర్ అటెండెన్స్, లీప్ యాప్ డౌన్ లోడ్స్ పైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పల్నాడు జిల్లాలో స్కూల్ అకడమిక్ స్టార్ రేటింగ్ లో హైస్కూల్స్ ఎక్కువగా 3స్టార్ రేటింగ్ లో ఉండటం పట్ల మంత్రి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా కృషిచేయాలన్నారు. పల్నాడు డీఈవో పీవీజే రామారావు స్పందిస్తూ.. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, విద్యార్థుల డ్రాపౌట్స్ పై దృష్టిసారించినట్లు చెప్పారు.

కర్నూలు జిల్లాపై ప్రత్యేక దృష్టిసారిస్తాం

కర్నూలు జిల్లా ఫలితాల పట్ల మంత్రి లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. యువగళం పాదయాత్ర సమయంలో కర్నూలు జిల్లాలో భయానక పరిస్థితులు చూశానని, కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం అవసరమైన అన్ని చర్యలు చేపడతామని చెప్పారు. ఇందుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం, డ్రాపౌట్స్ పై ఎక్కువ దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్, పదో తరగతి పరీక్షా ఫలితాలు, టీచర్, స్టూడెంట్స్ అటెండెన్స్ లో జిల్లా వెనుకబడి ఉందని చెప్పారు.

మన్యం జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం బాగుంది

పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం బాగుందని, ఇందుకు గల కారణాలను మంత్రి లోకేశ్ ఆరా తీశారు. జిల్లాలో జీఎఫ్ఎల్ఎన్ ఇంప్రూవ్ మెంట్ కు ఇంకా అవకాశం ఉందని, దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్త వహించాలని సూచించారు. ముస్తాబు కార్యక్రమాన్ని ప్రశంసించారు. డీఈవో పి. బ్రహ్మాజీ రావు స్పందిస్తూ.. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లా అగ్రస్థానంలో ఉందని చెప్పారు. త్వరలో 6వేల మంది విద్యార్థులతో కోలాటం కార్యక్రమం నిర్వహణకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

అకడమిక్ ఎక్స్ లెన్స్ పై దృష్టిపెట్టండి

పశ్చిమ గోదావరి జిల్లాలో అకడమిక్ ఎక్స్ లెన్స్ పై దృష్టికేంద్రీకరించాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, స్టూడెంట్-టీచర్ రేషియో బాగుందని ప్రశంసించారు. డీఈవో నారాయణ స్పందిస్తూ.. ప్రైమరీ స్కూల్స్ లో టీచర్ అటెండెన్స్ తక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారిస్తామని చెప్పారు. డోర్ టూ డోర్ ప్రచారంలో లీప్ యాప్ డౌన్ లోడ్స్ పై దృషిపెడతామని తెలిపారు. తిరుపతి జిల్లాకు చెందిన ఎస్జీటీ వాణి, అనంతపురం జిల్లా డీఈవో మోహన్ కృషిని మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# ఈ నెల 27, 28 తేదీల్లో 'హైబ్రిడ్' పద్ధతిలో టీడీపీ మహానాడు: సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

తగ్గించుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపును గౌరవిస్తూ, దేశంలో ఇంధన (పెట్రోల్, డీజిల్) కొరతను దృష్టిలో ఉంచుకుని, ఈ నిర్ణయాన్ని ఏపీలోనూ అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భావించారని అన్నారు. అందుకే నెల్లూరు కాకుండా మంగళగిరి కేంద్ర కార్యాలయంలో 'హైబ్రిడ్ మహానాడు' నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో వర్చువల్ హైబ్రిడ్ విధానమే సరైనదని ఆయన అభిప్రాయపడ్డారు. నారా లోకేశ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత జరుగుతున్న మొదటి మహానాడు ఇదే కావడంతో అందరిలోనూ భారీ ఆసక్తి నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమం మొత్తం ఆయన నేతృత్వంలోనే అట్టహాసంగా జరగబోతోందని తెలిపారు.

# ప్రధానిపై రాహుల్ విమర్శలు.. తిప్పికొట్టిన భాజపా..

ఆ దేశ ప్రధాని మెలోనికి 'మెలోడి' చాక్లెట్లు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

పాక్ చేతిలో కీలుబొమ్మగా రాహుల్...ప్రధానిపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను భాజపా అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా తిప్పికొట్టారు. ఆయన చేసే వ్యాఖ్యల వెనుక పాక్ హస్తం ఉందని.. అక్కడి నేతలు చెప్పినట్లుగా ఆయన మాట్లాడతారని విమర్శించారు. ప్రధానిని అగౌరవపరచడం అతనికి అలవాటుగా మారిపోయిందన్నారు.

# ఇక బయోమెట్రిక్ అక్కర్లేదు.. రేషన్ పంపిణీపై మంత్రి నాదెండ్ల కీలక ప్రకటన

అమలవుతున్న ఈ విధానాన్ని, త్వరలోనే రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నంలలో కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సీబీడీసీ విధానం ప్రకారం.. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక డిజిటల్ వ్యాలెట్ ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ డబ్బును డిజిటల్ రూపాయి రూపంలో నేరుగా లబ్ధిదారుల వ్యాలెట్‌కు జమ చేస్తుంది. లబ్ధిదారులు ఆ డిజిటల్ డబ్బుతో రేషన్ దుకాణాల్లో తమకు కావాల్సిన సరుకులు కొనుగోలు చేయవచ్చు. ఈ విధానంలో బయోమెట్రిక్ అవసరం కూడా ఉండదు. దీనివల్ల ప్రభుత్వ సబ్సిడీ ఎంత వస్తుందో లబ్ధిదారులకు, తమ మార్జిన్ ఎంత వస్తుందో డీలర్లకు స్పష్టత ఉంటుందని మంత్రి వివరించారు. రేషన్ పంపిణీతో పాటు మరికొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కింద ఇకపై సన్న బియ్యానికి బదులుగా నాణ్యమైన స్టీమ్డ్ రైస్ సరఫరా చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రి ఆమోదం తెలిపారన్నారు. అలాగే, రాష్ట్రం నుంచి 2 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం కొనుగోలు చేసేందుకు కేంద్రం అంగీకరించిందని వెల్లడించారు. ఇవేకాకుండా, వినియోగదారులకు తక్కువ ధరలకే నిత్యావసరాలు అందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి మినీమార్టులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, ఏపీకి గర్వకారణమైన అరకు కాఫీని దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మిలటరీ క్యాంటీన్లలో విక్రయించేందుకు ఎన్‌సీసీఎఫ్ (నేషనల్ సెంట్రల్ కోఆపరేటివ్ ఫెడరేషన్) అంగీకరించిందని మనోహర్ హర్షం వ్యక్తం చేశారు.

# ఇన్నాళ్లూ అణగదొక్కారు.. ఇప్పుడైనా దళితులను ఎదగనివ్వండి

కలిసి వైకాపా పాలనలో దళితులకు జరిగిన అన్యాయాలపై మంగళవారం థామస్ విలేకర్లతో మాట్లాడారు. తాను అక్రమంగా సంపాదించాల్సిన అవసరం లేదని, వైద్యవృత్తి ద్వారా తనకు సంపాదన బాగానే ఉందని, అలాంటప్పుడు మట్టి ఎందుకు అక్రమ రవాణా చేస్తానన్నారు.

# నక్సలిజాన్ని అంతం చేయడంలో భాజపాయేతర ప్రభుత్వాలూ సహకరించాయ్

స్వీకారం చేయగానే నక్సల్స్ అంతానికి బీజం పడింది. 2024 ఆగస్టు 24న అన్ని రాష్ట్రాల డీజీపీలతో జరిగిన సమావేశంలో 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని అంతం చేయాలని తీర్మానించాం. 2026 మార్చి 31 నాటికి లక్ష్యాన్ని సాధించాం' అని అమిత్ షా వివరించారు.

# శ్రీశ్రీ రవిశంకర్ గొప్ప మానవతావాది

ఎన్నో కొత్త టెక్నాలజీలకు రాష్ట్రాన్ని వేదికగా చేస్తున్నాను. టెక్నాలజీలు ఎన్ని వచ్చినా ప్రశాంతత లేకుంటే ఉపయోగం ఉండదు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఏపీకి తన సేవలు అందించాలి. అత్యుత్తమ రాష్ట్రంగా నిలిపేందుకు గురూజీ సహకారం కావాలి" అని చంద్రబాబు అన్నారు.

ఐటీ సంస్కరణల ఘనత చంద్రబాబుదే: శ్రీశ్రీ రవిశంకర్

ఐటీ సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ వేదికపై నిలిపారని ఆయన కొనియాడారు. "అమెరికా సదస్సులో చంద్రబాబు గొప్ప విషయం చెప్పారు. యువతలో అత్యుత్తమ పరివర్తన సాధించడం తన లక్ష్యమన్నారు. నేడు ఆయన తన లక్ష్యాన్ని సాధించారు. అమెరికాలో ఏపీకి చెందిన 60-70 శాతం మంది ఐటీ ఉద్యోగులు తెలుగు మాట్లాడతారు. మేరీల్యాండ్, వర్జీనియా ప్రాంతాలు మినీ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నాయి" అని శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు.

# వైఎస్సార్ పేరు చెప్పి ప్యాలెస్‌లు కట్టారు

ఆశయాలను నిలబెట్టడమే. ఆయన సులువుగా సీఎం కాలేదు. అయ్యాక కూడా ఎంతో కష్టపడ్డారు. ఈ మధ్య నాయకులు ఒకసారి సీఎం అయితే ప్రజలకు అందుబాటులో ఉండరు. సొంత పార్టీ నాయకులకూ కనపడరు. సీఎం అంటే ఎలా ఉండాలో వైఎస్సార్ చూపించారు. రాహుల్‌ని ప్రధాని చేయాలని వైఎస్సార్ కోరుకున్నారు. ఆయన కల నిజం చేయడానికే నేను కాంగ్రెస్‌లో ఉన్నా. వైఎస్సార్ బతికి ఉంటే రాష్ట్ర విభజన జరిగేది కాదు. తెలంగాణ ఉద్యమంలో ఎక్కువ మంది చనిపోకూడదనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ విభజించింది' అని షర్మిల అన్నారు. సమావేశంలో కేంద్ర మాజీ మంత్రులు పల్లంరాజు, జేడీ శీలం, ఏఐసీసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, పీసీసీ మాజీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, మస్తాన్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ డీలర్లు, గోడౌన్లపై తనిఖీలు చేపట్టండి

తక్షణమే విచారణ జరపాలని ఆయన సూచించారు. రైతులకు సాగు సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఇకపై ప్రతిరోజూ జిల్లాల వారీగా ఎరువుల నిల్వలపై (స్టాక్) ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. అన్నదాతలను మోసం చేసే ఏ ఒక్క చర్యను ప్రభుత్వం ఉపేక్షించబోదని హెచ్చరించారు. ఏ డీలరైనా ఎరువులను బ్లాక్‌కు తరలించినా లేదా పక్కదారి పట్టించినా వారి లైసెన్సులను తక్షణమే రద్దు చేయడంతో పాటు, వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆజ్ఞాపించారు.

# జడ బాలనాగేంద్రం వ్యాఖ్యలు దారుణం
# మార్కాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 20)

మాజీ మంత్రి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి పై జనసేన ప్రచార కోఆర్డినేటర్‌గా ఉన్న జడ బాలనాగేంద్రం చేసిన వ్యాఖ్యలు దారుణమని మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జడ బాలనాగేంద్రం మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, వారి కుటుంబ సభ్యుల పై అవినీతి ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి ఆరోపణలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఉన్నాయని విమర్శించారు. గతంలో బాలినేని శ్రీనివాసరెడ్డిని ప్రశంసించిన బాల నాగేంద్ర కొద్ది రోజుల్లోనే తన వైఖరిని మార్చుకోవడం అనుమానాస్పదంగా ఉందన్నారు. ఎవరో ప్రభావం వల్ల లేదా ఇతర ప్రయోజనాల కోసం ఈ విధంగా ఆరోపణలు చేస్తున్నారనే సందేహం వ్యక్తం చేశారు. అదే విధంగా జనసేన పార్టీకి ఇటీవల కొత్త ఉత్సాహం వచ్చిందని, ముఖ్యంగా ఒంగోలు మరియు పశ్చిమ ప్రాంతాల్లో పార్టీ బలపడుతుందని తెలిపారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ మార్గ దర్శకత్వంలో కొత్త కమిటీలను ఏర్పాటు చేసి, పార్టీని




మరింత బలోపేతం చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఇలాంటి సమయంలో కొందరు వ్యక్తులు పార్టీ అభివృద్ధిని అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్నారని, కార్యకర్తల మధ్య అపోహలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కొంతమంది ప్రత్యర్థి పార్టీలతో కుమ్మక్కై పార్టీకి నష్టం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. బాల నాగేంద్రను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు గతంలో పార్టీకి సేవ చేసిన వ్యక్తి. కానీ ఇప్పుడు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరం. డబ్బు కోసం లేదా ఇతర ప్రయోజనాల కోసం ఈ విధంగా వ్యవహరించకండి అని హెచ్చరించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఈ పరిణామాలను పార్టీ అధిష్టానం గమనిస్తున్నదని, తప్పు చేసే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పార్టీ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని అందరూ కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన కమిటీ సభ్యులు విజయరావు నరసింహరావు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, మార్కాపురం ఏఎంసీ డైరెక్టర్ పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన కమిటీ సభ్యులు మండ్ల వెంకటయ్య, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, కంభం వెంకట రమణ, బెల్లంకొండ గోపి, ఎంఎన్ రెడ్డి, కృష్ణవేణి, వాసవి ప్రియ, మట్టం శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఎన్యుమరేటర్ సస్పెండ్

### ఉత్తర్వులు జారీ చేసిన మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

### 5గురికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన తహశీల్దార్ కృష్ణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 20)

జాతీయ ప్రాధాన్యత కల్గిన జనగణన విషయంలో నిర్లక్ష్యం వహించిన ఉప్పలపాడు సచివాలయ మహిళా కానిస్టేబుల్ షేక్ షహనాజ్ ను సస్పెండ్ చేస్తూ మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఉత్తర్వులు జారీ చేసినట్లు పొదిలి మండల తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి బుధవారం మీడియాకు తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన జనగణన విధుల్లో నిర్లక్ష్యం వహించడం పై రెండు రోజుల క్రితం కలెక్టర్ ఎం విజయ సునీత పొదిలి తహశీల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిన మహిళా కానిస్టేబుల్ షేక్ షహనాజ్‌ను సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అదే విధంగా విధులు సక్రమంగా నిర్వర్తించని మరో 5గురు ఉద్యోగులు వెటర్నరీ అసిస్టెంట్ ఇల్లూరి మల్లిక, వెల్ఫేర్ అసిస్టెంట్ యన్నాబత్తిన శ్రీనివాసులు, డిజిటల్ అసిస్టెంట్ బలిగ వెంకట ప్రసన్న, ఫిషరీస్ అసిస్టెంట్ వడ్డి విజయలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సయ్యద్ గౌస్ మొహిద్దీన్ భాషలకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. షోకాజ్ నోటీసుల కు వారు ఇచ్చే వివరణను తదుపరి చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టే ఏ కార్యక్రమాల్లోనైనా అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## ప్రకాశం పంతులు పోరాట స్ఫూర్తి, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి స్వామి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 20)



ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పోరాట స్ఫూర్తిని, త్యాగాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఒంగోలు కలెక్టరేట్ ఆవరణలోని ఆయన విగ్రహానికి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, బి ఎన్ విజయ్‌కుమార్, ఎపి పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, పిడిసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటరావులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం కోసం త్యాగం చేసిన వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులు అని అన్నారు. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. వారు ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెం లో జన్మించడం, జాతికి చేసిన సేవలకు గుర్తుగా వారి పేరున ప్రకాశం జిల్లా ఏర్పడడం జరిగిందన్నారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకికెదురుగా గుండె నుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందారన్నారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పోరాట స్ఫూర్తిని, త్యాగాలను ప్రతి ఒక్కరూ అనుసరిస్తూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఒంగోలు ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, మెప్మా పిడి విజయలక్ష్మి, తహసీల్దార్ మధుసూదన్‌రావు, టంగుటూరి ప్రకాశం పంతులు ముని మనవడు సంతోష్ కుమార్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)



## యువతికి బ్లాక్ మెయిల్
## బోరు బావిలో ముక్కలుగా యువకుడి మృతదేహం




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మే 20)

మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో కొన్ని రోజులుగా కనిపించకుండా పోయిన యువకుడు ఆంజనేయులు దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే మే 13న అదృశ్యమైన యువకుడి కోసం పోలీసులు, కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టారు. అయితే ఆ యువకుడు ప్రాణాలతో లేడనే చేదు నిజం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాత పరిచయాలు, వ్యక్తిగత వివాదాల నేపథ్యంలోనే ఈ దారుణం చోటు చేసుకున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కేసు వివరాలను బుధవారం మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు మీడియాకు వెల్లడించారు.

ప్లాన్ ప్రకారం హత్య....పట్టణంలోని ఓ యువతికి సంబంధించిన పాత వీడియోలను చూపిస్తూ ఆంజనేయులు కొంతకాలంగా బ్లాక్మెయిలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఈ విషయం పై సదరు యువతి కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం పెంచుకున్నారు. ఈ క్రమంలో యువతి ద్వారా ఆంజనేయులును రాత్రి సమయంలో ఇంటికి పిలిపించారు. అక్కడ యువతి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కలిసి అతడి పై విచక్షణారహితంగా దాడి చేసి ప్రాణాలు తీశారు. అనంతరం నేరాన్ని పక్కదారి పట్టించేందుకు యువకుడి మృతదేహాన్ని కత్తితో ముక్కలుగా నరికి, ఆనవాళ్లు దొరకకుండా సమీపంలోని పొలం బోరుబావిలో పడేశారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బోరుబావిలో పడేసిన శరీర భాగాలను ప్రత్యేక కెమెరాల సహాయంతో వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టంకు తరలించారు.



## అద్దంకి వైసీపీలో లుకలుకలు...!




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 20)

నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీలో అంతర్గతంగా అసమ్మతి పోరు చాప కింద నీరు లా వ్యాపించడం ఆ పార్టీ కార్యకర్తలకు మింగుడు పడటం లేదు. నియోజకవర్గంలోని కొన్ని మండలాలలోని గ్రామాలలో గతంలో పార్టీకి పనిచేసిన కొంతమంది సీనియర్ నాయకులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం తో ఆ గ్రామాలలో కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పార్టీలో ఈ లుక..లుకలు ఏమిటి అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ఇంచార్జ్ అశోక్ కుమార్ కూడా ఆ సీనియర్ నాయకులను పట్టించుకోకపోవడంతో కార్యకర్తలు మదన పడుతున్నారు.

ఇదిలా ఉండగా గ్రామాలలో కొంతమంది నాయకులు అయిష్టంగానే కార్యక్రమాలలో పాల్గొంటున్నామని చెప్పడం కోస మెరుపు.. తమ గ్రామాలలో పూర్తిస్థాయిలో నాయకత్వ బాధ్యతలు అప్పజెప్పడం లేదని వారు వాపోతున్నారు. సమన్వయ లోపమే ఇందుకు కారణం అని ఆ పార్టీ నేతలు బాహాటంగా చెబుతున్నారు. ఇలాగైతే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కష్టమవుతుందని వారు ఆరోపిస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పార్టీ పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని వారు వాపోతున్నారు. కనీసం కార్యకర్తలకు సమాధానం చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరొకవైపు కొన్ని గ్రామాలలో ద్వితీయక్యాడర్, కార్యకర్తల పరిస్థితి గందరగోళంగా మారింది. కనీసం మా కాలనీలలో జగన్ భరోసా కల్పించిన భీమాకు కూడా నోచుకోలేదని కార్యకర్తలు వాపోతున్నారు. నాయకత్వం వహించే ద్వితీయ కేడర్ నాయకులైతే తమను ఇంచార్జ్ అశోక్ కుమార్ అసలు గుర్తించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశానికి తమకు ఆహ్వానమే లేదని వారు ఏ కరువు పెడుతున్నారు. గత ఎన్నికలకు ముందు ఇప్పుడు అదే రీతిలో కొనసాగుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిసారి తమకు పార్టీలో అన్యాయమే జరుగుతుందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఇంచార్జ్ అశోక్ కుమార్ పార్టీని గాడిలో పెట్టి తమకు అందుబాటులో ఉండాలని నియోజకవర్గంలోని కార్యకర్తలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో జింక మృతి

### మృతదేహాన్ని మాయం చేసిన స్థానికులు

### విషయం తెలిసినా మిన్నకున్న అటవీ శాఖ అధికారులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 20)

బుధవారం తెల్లవారుజామున జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో పొదిలి పట్టణం బాప్టిస్ట్ పాలెం వద్ద పొలాల్లోంచి వచ్చిన ఒక జింకను గుర్తు తెలియని వాహనం వేగంగా బలంగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఘటనా స్థలంలోనే జింక మృతి చెందింది. అయితే ఈ విషయం రెండో కంటికి తెలియకుండా కొందరు స్థానికులు జింక మృతదేహాన్ని మాంసాహారం కింద తీసుకెళ్లినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా చనిపోయిన మృతదేహాన్ని అధికారులు లెక్క చెప్పాల్సి ఉండగా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. జింక కనపడకపోవడంతో తమకెందుకులే అన్నట్లుగా అటవీశాఖ అధికారులు ఉన్నట్లు చర్చ నడుస్తోందిమరి ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు విచారణ చేపట్టి జింక మృతదేహాన్ని తీసుకెళ్ళిన వారిని గుర్తిస్తారో లేదో చూడాలి మరి...!



## జిల్లా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోండి

### జిల్లా కలెక్టర్ విజయ సునీతను కోరిన ఎంపీ, ఎమ్మెల్యేలు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 20)

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, మార్కాపురం, కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబులు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీతను కోరారు. స్థానిక కలెక్టరేట్లోని ఆమె చాంబర్లో బుధవారం సమావేశమైన వీరు జిల్లా అభివృద్ధి పై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఏర్పడిన తర్వాత పరిస్థితి, ఉద్యోగులు, నిధుల కొరత, వీటి పై ఎలా ముందుకెళ్లాలి వంటి పలు అంశాల పై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ప్రత్యేక హాలు నిర్మించేందుకు ఎంపీ నిధుల నుంచి చర్యలు తీసుకుంటామని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ (తరువాయి 4లో...)

# ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 20)
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఉపాధి హామీ పథకానికి కేంద్రం మన రాష్ట్రానికి పదివేల కోట్లు కేటాయించాలని, మంచినీళ్లు, మజ్జిగ, పని ప్రదేశంలో టెంట్ సౌకర్యాలు కల్పించాలని, పేస్ యాప్ ను రద్దు చేయాలని, రెండు పూటలా పని పద్ధతిని రద్దు చేయాలని, ప్రతి కుటుంబానికి 200 రోజుల పనినియివ్వాలని, రూ. వేతనం యివ్వాలని, కూలీలకు పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ సిఐటియు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉలవపాడు సచివాలయంలో డేటా ఎంట్రీ ఉద్యోగి ఎన్ జయంతి కి బుధవారం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. రెండు పూట్ల పని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు, ఫేస్ యాప్ ని తీసేయాలని కోరారు. తీవ్రంగా ఉన్న రీత్యా టెంట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిఐటియు ఉలవపాడు మండల నాయకులు బి గోపాల్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు దగ్గు మాటి మాలకొండయ్య, వేటగిరి ప్రసాదరావు, తదితరులు ఉన్నారు.

# 22న జరగనున్న జూవెట్ మెమోరియల్ బాప్టిస్ట్ ఎన్నికలను బహిష్కరిస్తాం

స్టాండింగ్ కమిటీ

గో బ్యాక్ జిల్లా రిజిస్ట్రర్ అంటూ నినాదాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 20)
ఒంగోలులోని జూవెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి కమిటీకి ఈ నెల 22వ తేదీన జరగనున్న ఎన్నికలను తాము బహిష్కరిస్తున్నట్లు స్టాండింగ్ కమిటీ స్పష్టం చేసింది. బుధవారం చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను స్టాండింగ్ కమిటీ కార్యదర్శి యాదాల రాజశేఖర్, కోశాధికారి జగజ్జీవన్‌రావు వెల్లడించారు. 1960 సంవత్సరం నుండి బైలా ప్రకారం ఒక క్రమ పద్ధతిలో స్టాండింగ్ కమిటి సభ్యులను ఎన్నుకుంటూ వస్తున్నారని, అయితే ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా రిజిస్ట్రార్ అందుకు విరుద్ధంగా ఎన్నిక ప్రక్రియ చేపట్టడాన్ని వారు తప్పుపట్టారు. బైలా ప్రకారం కేవలం ఇద్దరు సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉండగా, కమిటీ మొత్తానికి ఎన్నిక ఎలా జరిపిస్తారని వారు ప్రశ్నించారు. చర్చి స్టాండింగ్ కమిటీలో 13 మంది సభ్యులు ఉంటారని, ఎప్పుడూ ఒకేసారి 13 మంది సభ్యుల ఎన్నిక జరగలేదన్నారు.
కోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న జిల్లా రిజిస్ట్రార్ చర్యలను నిరసిస్తూ తాము ఈనెల 22వ తేదీ జరిగే ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఆ సమయంలో ఏమైనా శాంతి భద్రతల సమస్యలు తలెత్తితే అందుకు జిల్లా రిజిస్ట్రార్ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో చర్చి పాస్టర్ జాన్ కెనడి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రకాశం పంతులు పోరాట స్ఫూర్తి, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి









# పెట్రోల్ బంకు డీలర్ల సమస్యలు పరిష్కరించండి

కమిషనర్‌కు డీలర్ల వినతి

(షణ్ముఖ వెలుగు, విజయవాడ, మే 20)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హెపిసిఎల్ పెట్రోల్ బంక్ డీలర్లు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఇబ్బందులను బుధవారం రాష్ట్ర సివిల్ సప్లయ్సి కమిషనర్ కు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రావి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పలువురు డీలర్లు కలిసి వినతిపత్రం రూపంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో (ఓఎంసి)లతో పోలిస్తే, వాస్తవ మార్కెట్ డిమాండ్, అమ్మకాల సామర్థ్యంతో సంబంధం లేకుండా, పవర్ పెట్రోల్‌ను కొనుగోలు చేయమని క్షేత్రస్థాయి అధికారులు డీలర్ల పై నిరంతరం ఒత్తిడి తెస్తున్నారన్నారు. రోజుకు 25 నుండి 50 లీటర్ల కంటే ఎక్కువ పవర్ పెట్రోల్ అమ్మలేని చిన్న పరిమాణ గ్రామీణ, సెమీ అర్బన్ రిటైల్ అవుట్‌లెట్‌లు కూడా, కొన్ని సందర్భాల్లో 3 కేఎల్ వరకు గ్రౌండ్ స్టాక్‌ను ఉంచుకోవలసి వస్తోంది. ఇది డీలర్ల వర్కింగ్ క్యాపిటల్ పై తీవ్రమైన ఒత్తిడిని కలిగిస్తూ, అనవసరమైన ఆర్థిక భారాన్ని సృష్టిస్తోంది. భారతదేశవ్యాప్తంగా ప్రీమియం ఇంధన అమ్మకాల విషయంలో ఇతర ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు డీలర్లపై ఒత్తిడి తేనప్పటికీ, కేవలం మాత్రమే స్థానిక మార్కెట్ పరిస్థితులను, వినియోగదారుల ఆమోదాన్ని పరిగణనలోకి తీసుకోకుండా తప్పనిసరిగా కొనుగోలు చేయాలని పట్టుబడుతోందన్నారు. డీలర్లు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ సేల్స్ ఆఫీసర్లు, రీజినల్ మేనేజర్లు తరచుగా ఇండెంట్ ఆమోదాలు, లోడ్ సరఫరాకు సంబంధించి సరైన వివరణ ఇవ్వడం లేదన్నారు. అడ్వాన్స్ చెల్లింపులు చేసిన తర్వాత కూడా అనేక ప్రాంతాల్లోని డీలర్లు లోడ్ సరఫరా నిర్ధారణ కోసం రెండు, మూడు రోజులు వేచి ఉండవలసి వస్తోందన్నారు. కంపెనీ ఖాతాలో చెల్లింపు కనిపించిన తర్వాత కూడా సరఫరాలు విడుదల అవుతాయో లేదో అంచనా వేయలేకపోవడంతో ఈ అనిశ్చితి డీలర్లలో ఆందోళనను సృష్టించిందన్నారు. అంతే కాకుండా అనేక ప్రాంతాల్లోని వినియోగదారులు ధరల వ్యత్యాసం కారణంగా పవర్ పెట్రోల్ కొనడానికి సుముఖంగా లేరన్నారు. ఫలితంగా డీలర్లు విలువైన వినియోగదారులను కోల్పోతున్నారని తెలిపారు. వారు క్రమంగా పోటీదారుల రిటైల్ అవుట్‌లెట్‌లకు మారుతున్నారని చెప్పారు. ఇది హెచ్‌పిసిఎల్ డీలర్ల వ్యాపార మనుగడ, వినియోగదారులను నిలుపుకోవడం పై గణనీయంగా ప్రభావం చూపుతోందన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని స్థానిక మార్కెట్ డిమాండ్, వినియోగదారుల ప్రాధాన్యతకు విరుద్ధంగా పవర్ పెట్రోల్‌ను తీసుకోవాలని డీలర్లను బలవంతం చేయవద్దని సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థిస్తున్నామన్నారు. నిజమైన అమ్మకాల సామర్థ్యం, వినియోగదారుల ఆమోదం ఆధారంగా పనిచేయడానికి డీలర్లను అనుమతించాలని కోరారు. డీలర్ల ప్రయోజనాలను పరిరక్షించడానికి, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆరోగ్యకరమైన వ్యాపార కార్యకలాపాలను కొనసాగించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# జిల్లా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోండి

హట్కో ఫండింగ్ ఏజెన్సీ ద్వారా నిధులు తీసుకువచ్చి మార్కాపురం మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోబోతున్నట్లు ఆయన వివరించారు. ఇక కలెక్టరేట్‌కు కేటాయించిన రూ.50 కోట్ల నిధులను రాబట్టే విషయం పై చర్చించారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు సైతం ఇక్కడ పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్ విజయ సునీత వారిని కోరారు. అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి చేసుకునేందుకు ముందడుగు వేద్దామన్నారు. జిల్లా అభివృద్ధి, సమస్యల పై ఎమ్మెల్యేలంతా ఒకసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వివరిద్దామని నిర్ణయానికి వచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, డిఆర్ఓ వెంకట శివరామిరెడ్డి, డీఎస్పీ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




# వడగాలుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 20)
జిల్లాలో పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు అప్రవత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వడగాలులు ఎక్కువగా ఉన్నందున ప్రజలు బయటకు రావద్దని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రానున్న వారం రోజులపాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు ఇళ్ల వద్దనే ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# కిశోర వికాసం ప్రత్యేక వేసవి శిబిరం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మే 20)
కనిగిరి మండలం లింగారెడ్డిపల్లి (కొత్తపల్లి) అంగన్వాడీ కేంద్రము నందు బుధవారం కిశోర వికాసం ప్రత్యేక వేసవి శిబిరాల కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన, వాటి ప్రాముఖ్యత అనే అంశం పై కిశోర బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ భారత ప్రభుత్వం బాలబాలికల రక్షణ, విద్య, సాధికారత కోసం పోక్సో చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, విద్యాహక్కు చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం, గృహహింస చట్టం, రాజ్యాంగ హక్కులను కల్పించిందని అన్నారు. పోక్సో చట్టం-2012 అనేది18 సంవత్సరముల లోపు పిల్లలకు లైంగిక వేధింపులు, దోపిడీ, అశ్లీలత నుండి రక్షించడానికి తీసుకొచ్చిన కఠినమైన చట్టమని ,రక్షణకు ప్రత్యేక కోర్టులు ఉన్నాయని నేరం తీవ్రతను బట్టి 10 సంవత్సరముల నుండి మరణశిక్ష వరకు పడే అవకాశం ఉందని అన్నారు. బాల్యవివాహ నిషేధ చట్టం- 2006ను గురించి, దానివల్ల కలిగే ఆరోగ్య సమస్యలను గురించి , జరిగితే పడేశిక్షలను గురించి, టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల కలిగే దుష్ప్రభావాలను గురించి, విద్యాహక్కు చట్టం- 2009 గురించి, గృహహింస చట్టం గురించి, రాజ్యాంగ హక్కులను గురించి కిశోర్ బాలికలకు అవగాహన కలిగించారు. బాలికలకు కలిగిన పలు సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.
బాల బాలికలకు ఏదైనా సమస్య కలిగితే అత్యవసర సహాయం కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు, పోలీసు 100కు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చునన్నారు. బాలికలందరూ విద్యను అభ్యసిస్తామని, బాల్యవివాహాలు చేసుకోబోమని ప్రతిజ్ఞ చేసిరి. తదుపరి గ్రామంలో కిశోర వికాసం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త బి ధనమ్మ, గ్రామంలో కిశోర బాలికలు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.





# జడా రసూల్‌ను హత్య చేసిన దేశం అగ్రకుల హంతకులను అరెస్టు చేయాలి

**మాదిగ కులస్తుడి హత్య కేసులో హంతకులకు మద్ధతు పలుకుతున్న ఉదయగిరి తెలుగుదేశం ఎమ్మెల్యే**
**రసూల్‌ను హత్య చేసిన సివిల్ సప్లై డిటి శ్రీనివాసులును ఉద్యోగం నుండి డిస్మిస్ చేయాలి**
**దారుణ హత్యకు గురైన రసూల్ కుటుంబాన్ని నెల్లూరు జిల్లా కలెక్టర్ పరామర్శించాలి**
**దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 20)

జడా రసూల్ అను మాదిగ కులస్తుడ్ని హత్య చేసిన అగ్రకుల అంతకులును వెంటనే అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఒంగోలు కలెక్టరేట్ వద్ద నెల్లూరు జిల్లా కొండాపురం మండలం గానుగ పెంట గ్రామానికి చెందిన జడా రసూల్ అను మాదిగ కులస్తుని హత్య కేసులో అగ్రకుల తెలుగుదేశం అంతక ముఠాను అరెస్టు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ధారా అంజయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావ్ మాట్లాడుతూ జడా రసూల్ అను మాదిగ కులస్తున్ని మోటార్ సైకిల్ ను వింజమూరు డిప్యూటీ తాసిల్దార్ పత్తిపాటి శ్రీనివాసులు ఈ నెల 15వ తేదీన కారుతో గుద్ది చ్చాడన్నారు. పక్కనే ఉన్న హాజరత్ అను అతను మోటార్ సైకిల్ ను అడ్డంపెట్టి కారును నిలిపివేశాడన్నారు. అంతట అగ్రకుల అహంకారంతో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు కొమ్మి గ్రామానికి చెందిన తన ముఠా10 మందిని పిలిపించటంతో వారు వచ్చి రసూల్, హజరత్ అను మాదిగల పై కర్రలతో దాడి చేశారన్నారు. ఈ అమానుష దాడిలో రసూల్ చనిపోగా హాజరత్ పారిపోయాడన్నారు. పత్తిపాటి శ్రీనివాసులు డిప్యూటీ తాసిల్దారుగా ప్రస్తుతం వింజమూరు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారిగా పనిచేస్తున్నడాన్నారు. కాకర్ల సురేష్ ప్రధాన అనుచరుడుగా ఉంటున్న డిప్యూటీ తాసిల్దార్ తన కొడుకు సిమేంద్ర తో కలిసి కారులో వస్తు మాదిగల మోటార్ సైకిల్ ను ఢీ కొట్టి, అదేమని అడిగినందుకు రసూల్, హజరత్ పై అత్యాయత్నం చేశారన్నారు. తరవాత రసూల్ శవాన్ని సాక్షాధారాలు లేకుండా మాఫీ చేసేందుకు ప్రక్కనే ఉన్న పొలాల్లో ఉండే నేలబావిలో పడేశారన్నారు. రాత్రంతా రసూల్ కోసం వెతికిన కాలనీవాసులకు రసూల్ జడా కనిపించలేదన్నారు. తెల్లారి రసూల్ సోదరుడు కాలయ్యా ను ఉదయగిరి తెలుగుదేశం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అనుచరులు రాజీకి రావాలని సెటిల్మెంట్ చేసుకుందామని బెదిరించారన్నారు. కొండాపురం ఎస్సై మాల్యాద్రి కలిగిరి సిఐ సుబ్బారావులు తెలుగుదేశం ఎమ్మెల్యే ఆదేశాలతో మృతుడు రసూల్ మోటార్ సైకిల్ ను అత్యాయత్నానికి గురైన హజరత్ మోటార్ సైకిల్ ను వారి ఫోన్లను పోలీసులు చీజ్ చేశారన్నారు. కానీ హత్యకు కారణమైన అగ్రకుల సివిల్ సప్లయర్ డిప్యూటీ తాసిల్దార్ పత్తిపాటి శ్రీనివాసులు కారును ఇంతవరకు సీజ్ చేయలేదన్నారు. ఈ అగ్రకుల అమానుష అరాచక ఘటన ఈనెల 15వ తేదీ జరగ్గా, 17వ తేదీ కావాలి ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం జరిగింది. మాదిగ కులస్తుడు జడా రసూల్ ను తెలుగుదేశం కమ్మ కుల అంతక ముఠా హత్య చేసి కేసును తారుమారు చేయటానికి శవాన్ని బావిలో వేసి ఆత్మహత్యగా చిత్రీకరించారనీ అన్నారు.అంతట హంతకులకు కొమ్ము కాస్తున్న కొండాపూర్ ఎస్సై మాల్యాద్రి, కలిగిరి సిఐ సుబ్బారావులు ఈ ఘటనను అనుమానాస్పద మరణంగా కేసు కట్టారన్నారు. తరువాత బాధితులు ఆందోళనలతో హత్యా, ఎస్సీ ఎస్టీ యాక్ట్ గా మార్చారన్నారు. 17వ తేదీ నెల్లూరు జిల్లా ఎస్పీ వేజెండ్ల అజిత రసూల్ కుటుంబాన్ని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారన్నారు. రసూల్ హత్య కేసులో కావలి డీఎస్పీని తొలగించి నెల్లూరు జిల్లా ఏఎస్పి దీక్ష ను విచారణ అధికారిగా నియమించారన్నారు. తాము సోమవారం రసూల్ హత్యకు గురైన ప్రాంతాన్ని కుటుంబ సభ్యులను గ్రామస్తులను విచారించామన్నారు. కావలి డిఎస్పి రమణ్ కుమార్ తో రసూల్ హత్యపై మాట్లాడామన్నారు. అగ్రకుల అహంకారంతో మాదిగ కులస్తుడు జడ రసూల్‌ను దారుణంగా హత్య చేసి హజరత్ పై హత్యాయత్నం చేసి కేసు మాఫీకి ప్రయత్నించి హంతకులు అరెస్టు కాకుండా గొడుగు పడుతున్న ఉదయగిరి తెలుగుదేశం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అగ్రకుల అంతక రక్షక వైఖరి నిరసిస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లా కలెక్టర్, ఎస్సీ, ఎస్టీ యాక్ట్ చైర్మన్ ఇమాంసు శుక్ల రసూల్ కుటుంబాన్ని పరామర్శించి హంతకులను అరెస్టు చేయించాలన్నారు. మాదిగల ఇళ్లకు వెళ్లి మేలు చేశామని డప్పులు కొడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం కావలికి వచ్చి కూడా మత్స్యకార సేవలో పాల్గొన్న డె తప్పు హత్యకు గురైన మాదిగ రసూల్ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదన్నారు. ఒంగోలులో వీరయ్య చౌదరిని అను తెలుగుదేశం లిక్కర్ వ్యాపారిని చంపితే హోం మంత్రి అనిత ను హుటా హుటిన ఒంగోలుకు పంపించి ముఖ్యమంత్రి మాదిగ కులస్తుడు రసూల్ హత్యకు గురైతే నెల్లూరు జిల్లాకు చెందిన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గాని, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కూడా ఎందుకు పంపించలేదన్నారు. రసూల్ హత్యకు గురైతే కనీసం గానుగ పెంట వీఆర్వో కూడా రాలేదన్నారు. కావున హత్యకు గురైన రసూల్ కుటుంబాన్ని గ్రామాన్ని నెల్లూరు జిల్లా కలెక్టర్ వెంటనే సందర్శించాలని. రసూల్ అంతుకులను ఎస్సీ ఎస్టీ చైర్మన్గా జిల్లా ఎస్పీకి ఆదేశాలు ఇచ్చి అరెస్టు చేయాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య కాకుమాను రవి మాదిగ పరిరక్ష సమితి నాయకులు పత్రా బంగారం, బొమ్మల వంశి,మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, మాల వేదిక కన్వీనర్ దేవరపల్లి గోపి,యానాది పరిరక్షణ సమితి కన్వీనర్ కోలా జీవరత్నం తదితరులున్నారు.

# మేదరమెట్లలో స్వచ్ఛ పథం కార్యక్రమం








(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే 20)

మండలంలోని మేదరమెట్ల గ్రామంలో బుధవారం స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఎమ్మార్వో జివి సుబ్బారెడ్డి పాల్గొని గ్రామంలో చేపడుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలను వారు తెలుసుకున్నారు. అలాగే ఇంటింటికీ చెత్త సేకరణ కోసం వినియోగిస్తున్న స్వచ్ఛ రథం వాహనాన్ని కూడా పరిశీలించి, నిర్వహణ తీరుపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని ప్రతి బుధవారం గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, ఏపీఎం మాణిక్యాలరావు, ఏపీవో గాయత్రీ లక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కాలేషా, గ్రామ సెక్రటరీ లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు గడువు 24 వరకు పెంపు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 20)

వ్యవసాయ పనిముట్లు కోసం దరఖాస్తు గడువును మే 24వ తేదీ వరకు పెంచారని మండల వ్యవసాయాధికారి డి విజయకుమార్ బుధవారం ఓ ప్రకనటలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతరులకు 40 శాతం సబ్సిడీ పొందవచ్చు అని తెలిపారు. దరఖాస్తులను వెబ్ సైట్ ద్వారా లేక రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా పూర్తి చేయవచ్చని తెలియజేసారు.

# 24వ తేదీ వరకు తీవ్రమైన వేడి వాతావరణం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 20)

జిల్లాలో ఈనెల 24 వతేదీ వరకు తీవ్రమైన వేడి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉండవచ్చున్న వాతావరణ హెచ్చరికల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికలతో ఈ నెల 24వ తేదీ వరకు తక్షణ సన్నద్ధత, ఉపశమన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు , అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో వేడి వాతావరణంలో అనారోగ్యం మరియు మరణాల నివారణ, ప్రజల రక్షణ, మరియు అత్యవసర సేవల కొనసాగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వడగాలుల సన్నద్ధతపై ప్రజలకు చేయవలసినవి, చేయకూడని పనులపై అందుబాటులో ఉన్నచోట, ఎలక్ట్రానిక్ బోర్డులపై హెచ్చరికలు, ప్రజా భద్రతా సందేశాలను ప్రదర్శించాలన్నారు. బస్ స్టాండ్‌లు, మార్కెట్లు, కూడళ్లు, కార్మిక అడ్డాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆశ్రయ కేంద్రాలు, ఇతర రద్దీ ప్రాంతాలలో తగినంత త్రాగునీటి ఏర్పాట్లు ఉండేలా చూడాలని, శీతలీకరణ షెల్టర్లు, నీడ ఏర్పాట్లు, అవసరమైన చోట చలివేంద్రాలు, తాత్కాలిక నీటి కియోస్కులు, ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని, నీటి కొరత ఎక్కువగా ఉండే నివాస ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అత్యవసర పరిస్థితులలో స్పందించడం కోసం మున్సిపల్ కమిషనర్లు , జిల్లా పరిపాలన, వైద్య, ఆరోగ్య, పోలీస్, రెవెన్యూ, విద్య, అగ్నిమాపక సేవలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పట్టణ స్థానిక సంస్థలు వీధి జంతువులు, పక్షుల కోసం తగిన బహిరంగ ప్రదేశాలు, పార్కులు, మార్కెట్లు, ఇతర ప్రదేశాలలో నీటి గిన్నెలు, మట్టి కుండలను ఏర్పాటు చేయాలని, వాటిని శుభ్రంగా ఉంచి, క్రమం తప్పకుండా నింపేలా చూసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు, అధికారులు రాబోయే నాలుగు రోజుల పాటు ప్రతిరోజూ సన్నద్ధతా చర్యలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయి అమలులో ఎలాంటి అలసత్వం లేదని నిర్ధారించుకోవాలన్నారు.

# ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో ఖో ఖో పోటీలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 20)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా బుధవారం విద్యార్థులతో ముందుగా నీతి కథలు చదివించి, అనంతరం పిల్లలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసే క్రమంలో వారి కోరిక మేరకు ఖో ఖో పోటీలు నిర్వహించారు. అనంతరం రోజు రోజుకు ఎక్కువ మంది విద్యార్థులను గ్రంథాలయానికి పంపిస్తున్న తల్లిదండ్రులకు గ్రంథ పాలకుడు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. చివరిగా పిల్లలకు స్నాక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మొత్తం 44 మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలియజేశారు.

## శ్రీ పోలేరమ్మ తల్లి పొంగళ్ళ మహోత్సవంలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య





(షణ్ముఖ వెలుగు, చీరాల, మే 20)

చల్లారెడ్డి పాలెం గ్రామంలో నిర్వహించిన శ్రీ పోలేరమ్మ తల్లి పొంగళ్ల మహోత్సవం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ పెద్దలు మరియు కీర్తిపూర్ణ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎమ్మెల్యే గ్రామానికి చేరుకున్న సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య పోలేరమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని, గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ ప్రభను సందర్శించి ప్రత్యేకంగా అలంకరించిన ప్రభను పరిశీలించారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలేరమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక, సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో ఐక్యతాభావం పెంపొందుతుందని అన్నారు. గ్రామ దేవతల పట్ల భక్తి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించారు. గ్రామమంతా విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, భక్తుల రద్దీతో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ పెద్దలు, యువత, నిర్వాహకులు ప్రత్యేకంగా కృషి చేశారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 20)

మాచర్ల పట్టణంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు టౌన్ ప్రెసిడెంట్ సైపుల్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మొదటగా స్థానిక రామా టాకీస్ నందు జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం సూపర్ డూపర్ హిట్ అయినటువంటి ఊసరవెల్లి సినిమాను థియేటర్లో ప్రదర్శించి అభిమానులు తమ ఆనందాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా టౌన్ ప్రెసిడెంట్ షైపుల్ల మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ తమ నటన తోనే కాకుండా అభిమానులకు ఎంతో సహాయం అందిస్తూ అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాడని అలాంటి వ్యక్తి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తర్వాత సీనియర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద మరలా కేక్ కట్ చేయించి అభిమానులు స్థానికులకు మజ్జిగ పులిహోర పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# కర్లపాలెం కాలనీ వాసులకు ఇళ్ల పట్టాల పంపిణీ

**లాటరీ ద్వారా 80 మందికి ప్లాట్ల కేటాయింపు**
**లబ్ధిదారులకు పట్టాలు అందించిన ఎమ్మెల్యే ఇంటూరి, సబ్ కలెక్టర్ హిమవంశీ**
**రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ**
**అన్ని వసతులతో కూడిన కాలనీలో ఆదర్శవంతమైన లేఅవుట్ గా తీర్చిదిద్దుతాం**
**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**


(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 20)

రామాయపట్నం పోర్టు కోసం భూములు, ఇళ్ళు కోల్పోయిన గుడ్లూరు మండలం సాలిపేట పంచాయితీలోని కర్లపాలెం ూ కాలనీవాసులకు, రాష్ట్ర ప్రభుత్వం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద కొత్తగా కాలనీ నిర్మించబోతోంది. ఆ కాలనీలో 80 మంది లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో బుధవారం ప్లాట్లు కేటాయించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ హాజరై లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయించడంతోపాటు ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒక్కొక్కరికి 5 సెంట్లు చొప్పున స్థలాలు కేటాయించినట్లు చెప్పారు. మొత్తం 8.26 ఎకరాల విస్తీర్ణంలో కాలనీ ఏర్పాటు అవుతోందని, ఇప్పటికే జజ రోడ్లు కూడా నిర్మించామని చెప్పారు. ప్రజల అవసరాల కోసం ఇంకా తాగునీరు విద్యుత్ సౌకర్యాలతో పాటు అంగన్వాడి భవనం, దేవాలయం, చర్చి, కమ్యూనిటీ హాల్, ప్రహరీ నిర్మాణాలు త్వరలోనే మొదలవుతాయన్నారు. మొత్తంగా కాలనీలో ఒక్కొక్కరికి సగటున 9 లక్షల చొప్పున 7.28 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. భూములు త్యాగంచేసిన రైతులకు న్యాయంచేసే బాధ్యత పాలకులపై ఉంది. కానీ గత ప్రభుత్వంలో ఆవులవారిపాలెం, మొండివారిపాలెం పునరావాస కాలనీల్లో, సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చూపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ సౌకర్యాలన్నీ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే సాలిపేట గ్రామంలో 50 ఇళ్లు మిగిలిపోగా, వారు కూడా కొత్త కాలనీ కోరుకుంటున్నారని అన్నారు. వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని, త్వరలోనే వారి సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. రామాయపట్నం



సమీపంలో రూ.28 కోట్లతో జెట్టీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయాలతో సంబంధం లేకుండా, పోర్టుకు సహకరించిన ప్రతి ఒక్కరికి న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నానని నాగేశ్వరరావు వెల్లడించారు. పట్టాలు అందుకున్న కాలనీవాసులు సంబరపడిపోయారు. మొదట్లో ఇళ్లు కోల్పోయినందుకు బాధపడ్డా, తర్వాత ప్రభుత్వం అందిస్తున్న మంచి ప్యాకేజీతో సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు, కూటమి ప్రభుత్వం చేసిన మేలును ఎప్పటికీ మరిచిపోలేమని చెబుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రామాయపట్నం పోర్టు ఈఈ శివరాం, డిఈ మస్తాన్ రావు, ఏఈ గోపికృష్ణ, ఎలక్ట్రికల్ ఏడిఈ విజయ్ బాబు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసిల్దార్ బాలకిషోర్, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు సోములు, పార్టీ నాయకులు చాపల రమణయ్య, అట్లా కోటయ్య, ఆవుల శ్రీను, కొక్కిలిగడ్డ సుబ్రహ్మణ్యం, పొట్టేళ్ల మురళి, పోలుగంగు కృష్ణ, గొల్లపోతు హరిప్రసాద్, అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.







# నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ దేశ యువత భవిష్యత్తుపై జరిగిన దాడి

**- విద్యా మాఫియాను ఉక్కుపాదంతో అణచివేయాలి - పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్ రాజశేఖర్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 20)

రాజస్థాన్‌లో వెలుగులోకి వచ్చిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటన సాధారణ అవకతవకం కాదని, ఇది దేశ యువత భవిష్యత్తుపై జరిగిన కుట్రపూరిత దాడి అని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏ కార్యక్రమం ఉద్దేశించి పిడిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్ మాట్లాడుతూ. ఈ ఘటనపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐతో సమగ్ర విచారణ జరిపించి, విద్యా మాఫియాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టార్జిత డబ్బుతో సంవత్సరాల తరబడి శ్రమించి పరీక్షలకు సిద్ధమవుతుంటే, కొందరు డబ్బు దందా కోసం ప్రశ్నాపత్రాలను లీక్ చేసి విద్యా వ్యవస్థనే బజారులో అమ్మేస్తున్నారని మండిపడ్డారు. ఇది కేవలం లీకేజీ ఘటన కాదు, నిజాయితీగా చదివే విద్యార్థుల ఆశలు, కలలను హత్య చేసే నేరమన్నారు. నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షల్లో వరుసగా జరుగుతున్న లీకేజీలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తున్నాయని విమర్శించారు. పరీక్షల భద్రత కాపాడలేని ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు ఎలా హామీ ఇస్తుందని ప్రశ్నించారు. డబ్బు, రాజకీయ అండదండలతో నడుస్తున్న విద్యా మాఫియా దేశ విద్యా వ్యవస్థను పూర్తిగా కలుషితం చేస్తోందన్నారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న అధికారులు, మధ్యవర్తులు, మాఫియా గ్యాంగులు, రాజకీయ సంబంధాలు ఉన్న వారందరినీ వెంటనే అరెస్ట్ చేసి దేశద్రోహం, క్రిమినల్ కుట్ర కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు విధించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షా వ్యవస్థలో పూర్తిస్థాయి సంస్కరణలు తీసుకురావాలని, పారదర్శకత, అత్యాధునిక సాంకేతిక భద్రతతో పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కాపాడే వరకు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ాా.రాజశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు సిహెచ్ శ్యామ్, తరుణ్, ప్రేమ్ కుమార్, రచన, హాని, అన్వేష్, రామకృష్ణ, నరసింహారావు, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**46 మందికి రూ.19.67 లక్షల ఆర్థిక సాయం**

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 20)

అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక కొండంత అండగా నిలుస్తోందని పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ఆంజనేయులు పాల్గొన్నారు. నియోజకవర్గానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ.19,67,343 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోమంది నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని అన్నారు. అనారోగ్యం వల్ల ఆపదలో ఉన్న కుటుంబాలు ఆ సంక్షోభాన్ని అధిగమించి, తిరిగి సాధారణ జీవనాన్ని కొనసాగించేందుకు ఈ నిధులు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని తమ ఆర్థిక, ఆరోగ్య ఇబ్బందులను తొలగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్సల కోసం డబ్బులు చెల్లించలేని స్థితిలో ఉన్న వారికి ముందస్తుగా ఎల్ఓసీ కూడా మంజూరు చేస్తూ ప్రభుత్వం భరోసా ఇస్తోందన్నారు. వినుకొండ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల కాలంలో ఇప్పటివరకు మొత్తం 1,904 మంది లబ్ధిదారులకు రూ. 12,75,60,784 ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నామని వెల్లడించారు. లబ్ధిదారులందరూ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# ప్రపంచ రక్తపోటు పై అవగాహన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 20)

ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌తో పాటు పలు పోలీస్ స్టేషన్లలో పోలీస్ అధికారులు, సిబ్బందికి హైపర్ టెన్షన్ (ప్రపంచ రక్తపోటు దినోత్సవం)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి యోగా, మెడిటేషన్ కార్యక్రమాలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు తెలియజేశారు. ఒంగోలు ఏఆర్ డీఎస్పీ కె శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా, మెడిటేషన్ మానసిక ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రత, ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. విధి నిర్వహణలో ఎదురయ్యే శారీరక, మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఒంగోలులో హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ శ్రీరామచంద్ర మిషన్‌కు చెందిన భాస్కర్‌రెడ్డి, ఏ



విజయ లక్ష్మి మాట్లాడుతూ హృదయం పై ధ్యానం చేయడం ద్వారా మానసిక, శారీరక, భావోద్వేగ, ఆధ్యాత్మిక పరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లు, సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని ధ్యానం పెంపొందిస్తుందని పేర్కొన్నారు. అలాగే మంచి నిద్ర, సానుకూల ఆలోచనా విధానం, ప్రశాంతమైన మనసు మరియు సంకల్పశక్తి పెంపొందించుకోవడంలో మెడిటేషన్ ఎంతో ఉపయోగకరమని వివరించారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, సమతుల ఆహారం తీసుకోవడం, నిత్య వ్యాయామం చేయడం ద్వారా రక్తపోటును నియంత్రించవచ్చన్నారు. అలాగే పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని మానసిక ఆరోగ్యంపై కూడా శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకర జీవనశైలి ద్వారా గుండె సంబంధిత వ్యాధులను దూరం చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్‌ఐలు ప్రసాద్, మాల్యాద్రి, తిరుపతిస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ ప్రిస్కిప్షన్ లేని ఆన్‌లైన్ మందుల విక్రయాలు ప్రాణాంతకం

## కార్పొరేట్ ఆన్లైన్, ఫార్మసీల పై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 20)

కార్పొరేట్ ఫార్మసీలు అధిక శాతం డిస్కౌంట్లని, ఆన్‌లైన్ ఫార్మసీల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న మందుల విక్రయాలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని గ్రామంలోని మెడికల్ షాపుల యజమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ బుధవారం మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న యజమానులు పాత్రికేయులతో సంయుక్తంగా ముక్తకంఠంతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫార్మా కంపెనీల దోపిడీ, ఆగడాలు రోజు రోజుకు పెట్రేగి పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిస్క్రిప్షన్ లేని మందుల విక్రయాలు ప్రజల ప్రాణాలకే ప్రమాదం, అర్హత కలిగిన వైద్యుని ప్రిస్క్రిప్షన్ (చీటి) లేకుండానే ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా యథేచ్ఛగా మందులు సరఫరా అవుతున్నాయని, దీని వల్ల ప్రజలు స్వీయ వైద్యానికి(సెల్ఫ్-మెడిటేషన్)కు అలవాటు పడి ప్రాణాపాయస్థితికి చేరుకుంటన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీలన్నీ భారీ రాయితీల పేరుతో కార్పొరేట్ సంస్థలు సామాన్య ప్రజలను మభ్యపెడుతున్నాయని అన్నారు. అంతే కాక నాణ్యత లేని మందులను మార్కెట్లోకి తెస్తూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో అర్హత కలిగిన ఫార్మాసిస్టుల పర్యవేక్షణలో నడిచే స్థానిక మెడికల్ షాపుల మనుగడను ఈ ఆన్‌లైన్ కార్పొరేట్ శక్తులు పూర్తిగా దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం లాభార్జనే ధ్యేయంగా పెట్టుకున్న కార్పొరేట్ ఆన్‌లైన్ ఫార్మసీల పై ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోకపోతే, భవిష్యత్తులో ప్రజారోగ్యం పూర్తిగా క్షీణించే ప్రమాదం ఉందని భావిస్తూ వారు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఎస్ లక్ష్మిరెడ్డికి అందజేశారు. ఆయన వెంటనే స్పందిస్తూ మీరు అందజేసిన వినతి పత్రాన్ని సంబంధిత జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెంటనే తెలియపరిచి వెంటనే ఈ సమస్య పట్ల తగిన చర్యలు చేపట్టాలని నివేదిస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో స్థానిక గ్రామ మెడికల్ షాపు యజ మానులు దోగిపర్తి మల్లికార్జునరావు, దేవిరెడ్డి నరసింహారెడ్డి, కొండెబోయిన రాజమనోహర్, వెలుగు శ్రీను, మారంరెడ్డి కోనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం

## మంత్రి జనార్ధన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ఏలూరి

## పర్చూరుకు భారీ మౌలిక వసతుల ప్రణాళిక

## రైల్వే బ్రిడ్జిలు, రహదారులకు నిధులు ఇవ్వండి

## హై లెవెల్ వంతెనలు నిర్మాణం చేపట్టాలి

## మంత్రికి ప్రతిపాదనలు అందించిన ఎమ్మెల్యే

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మే 20)

రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని కోరారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, ప్రధాన రహదారుల అభివృద్ధి, సైడ్ డ్రైన్లు, హై లెవెల్ వంతెనల నిర్మాణాలకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సమర్పించారు.ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యాత్మక ప్రాంతాల్లో అత్యవసరంగా పనులు చేపట్టాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సదుపాయాలు కల్పిస్తే రైతులు, విద్యార్థులు, వ్యాపారులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పర్చూరు నియోజకవర్గంలో రహదారి, రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కీలక చర్యలు చేపట్టారు.

**చిన్నగంజాంలో రైల్వే బ్రిడ్జిలకు ప్రాధాన్యం....**

చిన్నగంజాం మండలంలోని రైల్వే గేట్ల వద్ద తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే ఏలూరి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సముద్రతీర ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్న ఈ మార్గాల్లో రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. సోపిరాల రైల్వే గేట్ నెం.228, చిన్నగంజాం మహాలక్ష్మి కాలనీ రోడ్ వద్ద గేట్ నెం.229, మున్నంవారిపాలెం, రాజుబంగారుపాలెం, కడవకుదుర-పందిళ్లపల్లి ఎర్రగేట్, కడవకుదురు-మోటుపల్లి హైస్కూల్ సమీపం, శ్రీ రామకోటేశ్వరస్వామి ఆలయం వెనుక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా రైల్వే క్రాసింగ్ బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేశారు.

**దెబ్బతిన్న రహదారుల అభివృద్ధి ప్రతిపాదన...**

పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు, చిన్నగంజాం, మార్టూరు, యద్దనపూడి మండలాల్లో ప్రధాన రహదారులు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భారీ వాహనాల రాకపోకలతో ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఎన్‌హెచ్-5 నుంచి పోలూరు



వరకు యనమదల-యద్దనపూడి రోడ్డు, ఎన్‌హెచ్ 5 నుంచి నాగండ్ల రోడ్డు, కారంచేడు లూప్ రోడ్డు, చీరాల-పర్చూరు వయా కారంచేడు, వీరన్నపాలెం రోడ్డు, తిమిడితిపాడు రోడ్డు, వంకాయలపాడు-కొడవలివారిపాలెం రోడ్డు, పందిళ్లపల్లి-కడవకుదురు వయా మోటుపల్లి, వంకాయలపాడు-సుబ్బారెడ్డిపాలెం-చింతగుంటపాలెంరోడ్డు, దుద్దుకూరు-ఇదుమూడి రోడ్డు, ఇంకొల్లు-నాగులుప్పలపాడు, ఇంకొల్లు-పంగులూరు, ఇంకొల్లు-సంతరవూరు, పర్చూరు-ఇంకొల్లు, బాపట్ల-పర్చూరు, కారంచేడు-ఇంకొల్లు, తిక్కరాజుపాలెం-చెరుకూరు, ఉప్పుగుండూరు రైల్వే స్టేషన్ నుంచి ఏటిమొగ వరకు రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

**డ్రైన్లు, హై లెవెల్ బ్రిడ్జిల ప్రతిపాదనలు...**

ఇంకొల్లు, వంకాయలపాడు గ్రామాల్లో రూ.3.81 కోట్లతో సైడ్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే ఏలూరి ప్రతిపాదించారు. అలాగే రొంపేరు డ్రెయిన్ పై కారంచేడు-కుంకలమర్రు రోడ్డులో రూ.18 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి, బల్లికురవ-పోలూరు రోడ్డులో రూ.12 కోట్లతో మరో హై లెవెల్ బ్రిడ్జి, ఇంకొల్లు-నాగులుప్పలపాడు రోడ్డులో దుద్దుకూరు వద్ద రూ.5 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి అంచనాలతో ప్రతిపాదనలు సమర్పించారు.

**సానుకూలంగా స్పందించిన మంత్రి...**

నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే ఏలూరి సమర్పించిన ప్రతిపాదనలపై మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. రహదారులు, వంతెనల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పూర్వ ప్రాథమిక విద్యను ముగించుకుని ఒకటవ తరగతిలోకి






(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 20)

జమ్మలమడ గ్రామంలో అంగన్వాడి సెంటర్‌లో 5 సంవత్సరాల నిండిన పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను ముగించుకుని ఒకటవ తరగతిలోకి సంసిద్ధత కార్యక్రమాలను నిర్వహించారు. పిల్లల శారీరక, మానసిక, భాష, మేధా, గణిత, సామాజిక సృజనాత్మక అభివృద్ధిని గురించి వివరించారు. పిల్లలతో అభివృద్ధిని చేయించారు. అనంతరం సర్టిఫికెట్లు ప్రతి విద్యార్థికి ఇవ్వడం జరిగింది. మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను అంగన్వాడి సెంటర్ కు అలవాటు చేయాలని సెంటర్‌లో ఆట, పాట, కథా, సంసిద్ధత, సృజనాత్మక, స్వేచ్ఛతో కూడిన విద్యను అందించేందుకు అంగన్వాడి టీచర్‌లు సిద్దంగా ఉన్నారని తల్లులకు తెలిపారు. సూపర్ వైజర్ బి అన్నపూర్ణ పిల్లలకు సర్టిఫికెట్లు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్స్, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీ సాయిరామ్ టౌన్ షిప్ ప్రారంభోత్సవం







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 20)

మార్కాపురం పట్టణం దేవరాజుగట్టు సమీపంలో 22 ఎకరాల్లో శ్రీ సాయి రామ్ టౌన్ షిప్ ను బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి, మార్కాపురం, కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, టిడిపి మార్కాపురం నియోజవర్గ పోల్ మేనేజ్మెంట్, క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్‌లు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మార్కాపురం జిల్లా అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. అలాగే వెనుకబడిన మార్కాపురం జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే జిల్లాకు కొన్ని పరిశ్రమలు తేవడానికి కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం పట్టణ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన మార్కాపురం జిల్లా చేసుకోవటం మనందరికి ఆనందదాయకమన్నారు. రాబోయే రోజుల్లో జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి బాటలు వేస్తా అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అత్యధిక స్థానాలు గెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కలుజువ్వలపాడులో 'స్వచ్ఛ రథం' గార్బేజ్ కలెక్షన్ ఐవీఆర్ఎస్ కాల్స్ పై అవగాహన




**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 20)**

పరిసరాల పరిశుభ్రత, గ్రామాల స్వచ్ఛతే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలనుప్రజలుసద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయరాం నాయక్ పిలుపునిచ్చారు. మండలంలోని కలుజువ్వలపాడు గ్రామ పంచాయతీలో 'స్వచ్ఛ రథం' 'డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్' (ఇంటింటికీ చెత్త సేకరణ) ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్ విధానం పై గ్రామస్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జయరాం నాయక్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇల్లాలు తడిచెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి స్వచ్ఛరథం వాహనాలకు అందించాలన్నారు. ఇంటింటికీ చెత్త సేకరణ ప్రక్రియను మరింత పటిష్టంగా పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐవీఆర్ఎస్ కాల్స్ విధానం పై ఆయన ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. మీ మొబైల్ ఫోన్లకు వచ్చే ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా చెత్త సేకరణ సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే సమాచారాన్ని నమోదు చేయాలని కోరారు.

**తడి, పొడి చెత్త విభజన :**

ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెత్తను వేరు చేసి స్వచ్ఛ రథం సిబ్బందికి ఇవ్వాలి. చెత్తసేకరణసేనలపైవచ్చేఫోన్కాల్స్‌కుస్పందించి,తద్వారా గ్రామ పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచడానికి సహకరించాలి. ప్రజల భాగస్వామ్యంతోనే కలుజువ్వలపాడు పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ పి సౌరి జ్యోజీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పఠాన్ సర్దార్ ఖాన్ నియామకం



**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే 20)**

ముస్లిం సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేదరమెట్ల కు చెందిన మాజీ వార్డ్ నెంబర్, ముస్లిం సీనియర్ నాయకులు పఠాన్ సర్దార్ ఖాన్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు రఫీ ఆదేశాల మేరకు రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ షేక్ ఖాదర్ బాషా, జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రఫీ నియామక పత్రం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పఠాన్ సర్దార్ ఖాన్ సేవలను సంక్షేమ సంఘం లో గుర్తించి అతనికి రెండోవసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని అన్నారు. ఆయన సేవలు ముస్లిం సంక్షేమ సంఘానికి అవసరమని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పజెప్పిన పదవిని అంతఃకరణ శుద్ధితో నెరవేరుస్తానని చెప్పారు. రాష్ట్ర జిల్లా నాయకులతో కలిసి జిల్లాలోని ఆయా గ్రామాలలో పర్యటించి ముస్లిం సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకుంటానని చెప్పారు. ముస్లిం సంక్షేమ సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని సర్దార్ ఖాన్ తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన సంక్షేమ సంఘంలోని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘంలోని సభ్యులు సర్దార్ ఖాన్ కు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వాసుపత్రిలో కార్పొరేట్ వైద్యం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 20)**

ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్)లో నిరుపేదలకు సైతం కార్పొరేట్ స్థాయి అత్యుత్తమ వైద్య సేవలు అందుతున్నాయని, అత్యాధునిక పరికరాలు, నిరంతర మందుల లభ్యతతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను సైతం కాపాడుతున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ఎస్ మాణిక్య రావు పేర్కొన్నారు.

ఇటీవల ఆసుపత్రిలో చేరిన ఒక రోగికి అత్యంత అరుదైన, ప్రమాదకరమైన నరాల వ్యాధిని గుర్తించి, సకాలంలో ఖరీదైన ఇంజక్షన్లు అందించి ప్రాణాలను కాపాడిన వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కొండేపి గ్రామానికి చెందిన పరస వెంకటేశ్వర్లు (32) అనే వ్యక్తి రెండు వారాల క్రితం తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఒంగోలు జి జి హెచ్ లో చేరారు. ఆయనకు రెండు కాళ్లు, చేతులు పడిపోవడం (సచ్చుబడటం), తీవ్రమైన తిమ్మిర్లు రావడం, రెండు అడుగులు వేస్తే కింద పడిపోవడం మరియు కింద కూర్చుంటే అస్సలు లేవలేకపోవడం వంటి లక్షణాలు ఉన్నాయి.

రోగి పరిస్థితిని గమనించిన జిజిహెచ్ న్యూరాలజీ విభాగం వైద్యులు వెంటనే రంగంలోకి దిగారు. అధునాతన నరాల పరీక్షలతో పాటు, వెన్నుపూస నుంచి నీరు తీసి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ద్వారా రోగి "జీబీ సిండ్రోమ్" అనే తీవ్రమైన నరాల జబ్బుతో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. జీబీ సిండ్రోమ్ అంటే నరాలకు సంబంధించిన అత్యంత తీవ్రమైన వ్యాధి. దీనికి సకాలంలో వైద్యం అందకపోతే కాళ్లు, చేతులు పూర్తిగా సచ్చుబడిపోయి రోగి మంచానికే పరిమితం అయ్యే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు శ్వాసకోస వ్యవస్థపై ప్రభావం చూపి మరణం కూడా సంభవించవచ్చు.



**రూ. లక్షల విలువైన ఇంజక్షన్లతో ఉచితంగా వైద్యం :**

ఈ వ్యాధి తీవ్రతను గుర్తించిన న్యూరాలజీ వైద్యులు డాక్టర్ నటరాజ్, డాక్టర్ హరి, వారి బృందం వెంటనే రోగికి అత్యంత ఖరీదైన ఐవిఐజి ఇంజక్షన్ల ద్వారా చికిత్స ప్రారంభించారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో 5 లక్షల రూపాయలు ఖర్చయ్యే ఈ ఇంజక్షన్లను, చికిత్సను ప్రభుత్వ ఆసుపత్రిలోనే పూర్తిగా ఉచితంగా అందించారు. ప్రభుత్వ ఫార్మసీలో మందులు అందుబాటులో ఉండటం, వైద్యుల నిరంతర పర్యవేక్షణ కారణంగా రోగి వెంకటేశ్వర్లు చాలా త్వరగా కోలుకుని, ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారు.

**వైద్య బృందానికి సూపరింటెండెంట్ అభినందనలు :**

సకాలంలో స్పందించి రోగికి పునర్జన్మను ప్రసాదించిన న్యూరాలజీ నిపుణులు డాక్టర్ నటరాజ్, డాక్టర్ హరి, డాక్టర్ సాధన వారి వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ "ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా మా వైద్యులు అద్భుతమైన సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వం సమకూరుస్తున్న అత్యాధునిక వైద్య పరికరాలు, నిరంతర ఫార్మసీ సేవల (మందుల లభ్యత) వల్లే ఇది సాధ్యమైంది. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా, ఇలాంటి అత్యవసర సమయాల్లో ప్రజలు ఒంగోలు జిజిహెచ్‌లోని నిపుణులైన వైద్య సేవలను ఉపయోగించుకోవాలి" అని కోరారు. తమకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించి, నడవగలిగేలా చేసిన వైద్యులకు, ప్రభుత్వానికి రోగి వెంకటేశ్వర్లు, ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. మీడియా సమావేశంలో అడ్మినిస్ట్రేటర్ కే అద్దయ్య, సిఎస్ ఆర్ఎంఓ డాక్టర్ మాధవీలత, ఏఆర్ఎంఓ డాక్టర్ సునీల్ గవాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీలు సాధికారత సాధించి సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 20)**

ఎస్సీలు సాధికారత సాధించి సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం ఒంగోలులో మంత్రి స్వామి దామచర్ల సక్కుబాయమ్మ మహిళా కాలేజీలో పోస్ట్ మెట్రిక్ కాలేజ్ హాస్టల్ అదనపు భవనాల నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దామచర్ల సక్కుబాయమ్మ కాలేజిలో రూ. 5 కోట్లతో పోస్ట్ మెట్రిక్ కాలేజ్ హాస్టల్ అదనపు భవనాలు నిర్మిస్తున్నాం. పీఎం అజయ్ కింద రూ. 86 కోట్లతో రాష్ట్రంలో 25 నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నాం. సాస్కి నిధులు రూ. 200 కోట్లతో రాష్ట్రంలోని హాస్టళ్లకు మరమ్మతులు, అదనపు భవనాలు నిర్మిస్తున్నాం. రూ.143 కోట్లతో 700 హాస్టళ్లకి మరమ్మతులు చేశాం. రూ. 58 కోట్లతో అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో అదనపు మరుగుదొడ్లు నిర్మించాం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, కనిగిరి, గిద్దలూరులో నూతన హాస్టళ్లు నిర్మిస్తాం. ఒంగోలులో దివ్యాంగ విద్యార్థుల కోసం రూ.3 కోట్లతో ప్రత్యేకంగా హాస్టల్ నిర్మిస్తున్నాం. త్వరలోనే మెస్ చార్జీలు పెంచుతాం. తిరుపతి, విజయవాడ, విశాఖ స్టడీ సర్కిళ్లలో 450 మందికి ఉచితంగా సివిల్స్ కోచింగ్ ఇస్తున్నాం. వీటితో పాటు ఒంగోలు, అమలాపురంలో నూతనంగా స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తాం. 250 మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ భాషలో ఉచిత శిక్షణ ఇచ్చి జర్మనీలో ఉద్యోగ అవకాశాల కల్పనకు చర్యలు చేపట్టాం. ఐఐటి, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లను 3 నుంచి 10 కి పెంచాం. మరో 17 పెంచి 25 జిల్లాలకు 25 ఐఐటీ నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. ఎస్సీ కార్పొరేషన్, డిఆర్డిఏ సహకారంతో సబ్సిడీతో 20వేల మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తాం. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ నిధులు రూ. 60 కోట్లు విడుదల చేశాం. విదేశీ విద్యను అభ్యసించే పేద విద్యార్థుల కోసం కలలకు రెక్కలు పథకానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఎస్సీలు సాధికారత సాధించి సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి స్వామి అన్నారు.





## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 20)**

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో బుధవారం జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి జూనియర్ ఎన్టీఆర్కు శుభాకాంక్షలు తెలిపారు. దీనిలో భాగంగా పలువురు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండి మరెన్నో సినిమాలు తీసి ప్రజల అభిమానాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపోతు మాధవరావు, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## అవసరమైన రంగాల్లోనే నైపుణ్య శిక్షణ ఇప్పించండి

**అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశం**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 20)**

అవసరమైన రంగాల్లోనే నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని ఆమె ఛాంబర్ లో బుధవారం జిల్లాలోని నైపుణ్య అభివృద్ధి అధికారులతో పాటు సంబంధిత శాఖ అధికారులతో జిల్లా నైపుణ్య అభివృద్ధి అభివృద్ధి కమిటీ మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. సంబంధిత శాఖ అధికారులు వారి పరిధిలో ఉండే నిరుద్యోగులకు జాబ్ మేళాల వివరాలు తెలియజేయాలన్నారు. అదేవిధంగా ఇతర దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ, సోలార్ పంప్ టెక్నీషియన్, డ్రోన్ పైలెట్స్, ప్రకృతి వ్యవసాయం, నిర్మాణరంగం వంటి వాటిలో యువతకు శిక్షణ ఇప్పించాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి కమిటీలో ఉన్న వివిధ శాఖలకు చెందిన 19 సభ్యులు సమన్వయంతో నిరుద్యోగులకు మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కంచిబాబు, సీడాప్ జీడిఎం శ్రీనివాసులు, జిల్లా మైనింగ్ అధికారి రవిప్రసాద్, మెప్మా సీఎంఎం ఎలీషాబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# హైబ్రిడ్ మోడ్‌లో టీడీపీ మహానాడు–2026

# శ్రేణులు సమాయత్తం కావాలి

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

## క్లస్టర్ ఇంచార్జిల సమావేశం నిర్వహించిన జీవీ






**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 20)**

తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆదర్శాలతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ ఔన్నత్యాన్ని చాటేలా, అధినేత నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో 'మహానాడు–2026' ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. వినుకొండ నియోజకవర్గంలోని క్లస్టర్ల ఇంచార్జిలతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయంగా పశ్చిమాసియా (మిడిల్ ఈస్ట్) లో నెలకొన్న యుద్ధ వాతావరణం, చమురు సంక్షోభం, ఇంధన పొదుపు చర్యలు మరియు ప్రభుత్వ పొదుపు వ్యూహాలలో భాగంగా ఈసారి మహానాడును నెల్లూరులో కాకుండా, ఈ నెల 27, 28 తేదీలలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో భౌతికంగా (ఫిజికల్) మరియు వర్చువల్ విధానంలో కలిపి 'హైబ్రిడ్ మోడ్' లో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మహానాడు సభలో సీనియర్ నేత యనమల రామకృష్ణుడు నేతృత్వంలోని కమిటీ రూపొందించిన ఎన్టీఆర్ జయంతి ప్రత్యేక తీర్మానం, సూపర్ సిక్స్ పథకాల ప్రగతి, కేంద్ర సహకారం, యువతకు ఉపాధి, ప్రతిపక్షాల తీరును ఎండగట్టడం వంటి దాదాపు 20 కీలక తీర్మానాలపై సుదీర్ఘంగా చర్చించి ఆమోదించనున్నట్లు పేర్కొన్నారు. పార్టీకి అసలైన ప్రాణం కార్యకర్తలేనని స్పష్టం చేస్తూ, సాంకేతికతను జోడించి వినూత్నంగా జరగబోయే ఈ డిజిటల్ మహానాడును విజయవంతం చేసేందుకు వినుకొండ నియోజకవర్గంలోని అన్ని క్లస్టర్ల ఇంచార్జిలు వెంటనే రంగంలోకి దిగాలని జీవీ ఆంజనేయులు ఆదేశించారు. ప్రతి సమూహం (క్లస్టర్) పరిధిలోని ప్రధాన సమన్వయకర్త పేరు, మొబైల్ నంబర్ మరియు వర్చువల్ ప్రసార బాధ్యతలు చూసే ఇద్దరు సాంకేతిక నిపుణుల వివరాలను తక్షణమే నమోదు చేయాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కార్యకర్తల కోసం ఎల్ఈడీ స్క్రీన్స్, హైస్పీడ్ ఇంటర్నెట్, క్వాలిటీ మైక్ సిస్టమ్‌తో పాటు సభా ప్రాంగణాల్లో ఏసీ వసతి, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ మరియు మధ్యాహ్న భోజన సౌకర్యాలు లోపం లేకుండా ఏర్పాటు చేయాలని పర్యవేక్షకులను ఆదేశించారు. యువనేత నారా లోకేష్ సమర్థవంతమైన నాయకత్వంలో భవిష్యత్తు తరాలకు దిశానిర్దేశం చేసేలా ఈ సమావేశాలు సాగుతాయని భరోసా ఇచ్చారు. గత సాధారణ ఎన్నికల్లో ప్రాణాలకు తెగించి పోరాడిన శ్రేణుల ఐక్యతను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పునరావృతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా చీఫ్ విప్ గుర్తుచేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలోని మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇగోలు, చిన్నపాటి విభేదాలకు తావివ్వకుండా, పూర్తి సమన్వయంతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థి ఏ పార్టీ వారైనా సరే సొంత అభ్యర్థిగా భావించి ఓట్ల బదిలీ జరిగేలా కష్టపడాలని, రాబోయే స్థానిక పోరులో అఖండ విజయమే లక్ష్యంగా మహానాడు వేదిక ద్వారా కార్యాచరణ ఖరారు కానుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన పెన్షన్ల పంపిణీని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల లబ్ధిని మరియు సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ వివరించి, క్షేత్రస్థాయిలో కూటమి బంధాన్ని మరింత పటిష్టం చేసేలా మహానాడు ద్వారా కార్యకర్తలను చైతన్యపరచాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు.

# మెడికల్ షాపుల బంద్ విజయవంతం









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 20)**

ఆన్ లైన్ మందులు అమ్మకాలను నిషేధిస్తూ ఆల్ ఇండియా డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మెడికల్ షాపులు బంద్ విజయవంతమైంది. ప్రకాశం జిల్లా డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆన్లైన్ మందులు అమ్మకాలను వెంటనే నిలిపివేయాలని, వీటి కోసం తీసుకొచ్చిన ప్రత్యేక జీవోలను రద్దు చేయాలని అన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 13 లక్షలమంది డ్రగ్ డీలర్స్ బందు పాటిస్తున్నారని దేశవ్యాప్తంగా అన్ని మందుల షాపులు మూతపడ్డాయని అన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే కలుగజేసుకొని ఈ జీవులను పూర్తిగా రద్దు చేయాలని దీనివలన ప్రజలకు ప్రమాదకరమైనటువంటి మందులు అందే అవకాశం ఉందని అందువలన ప్రభుత్వం పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆన్లైన్లో మందులు అమ్మకాలు అయితే డాక్టర్లు పిస్క్రిప్షన్ లేకుండానే అందే అవకాశం ఉందని కారణంగా యువత పూర్తిగా చెడిపోయే ప్రమాదం ఉందని అందువలన రాజ్యానికి భద్రత కలిగించేందుకు ఆన్లైన్ విధానాన్ని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దగ్గుమాటి కృష్ణారెడ్డి, పావులూరి శ్రీధర్, సలీష్, వెంకారెడ్డి, కూరపాటి వెంకట సత్యనారాయణ, ఏడు కొండలు నరసింహరావు, మాలంపాటి రమణరావు, కోటిరెడ్డి, రవికుమార్, వేమూరి సుబ్బారావు, శ్రీనివాసులురెడ్డి, సుధీర్, డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.





# ఉపాధి హామీ పథకంకి పది వేల కోట్లు నిధులు కేటాయించాలి



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 20)**

మన రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న ఉపాధి డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి కేంద్రం నుంచి పది వేల కోట్లు నిధులు కేటాయించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి ప్రతాప్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర వ్యవసాయ సంఘం పిలుపుమేరకు చిన్నగంజాం సచివాలయం నందు అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఇ సందర్భంగా ఉపాధి కూలీలా సమస్యలైన వేసవి కాలంలో పని దినాలను పెంచాలని, కూలీలకు వేతనాలు సకాలంలో పడేలా చూడలని, పని ప్రదేశంలో మంచినీళ్లు,మజ్జిగ, టెంట్ సదుపాయాలు, ప్రమాదంలో మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేషియా,ఫేస్ యాప్ రద్దు,రొండు పూటల పని రద్దు వంటి తదితర కూలీలా సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కారించాలని అయిన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పేదలను ఆర్థికంగా ఆదుకోవాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం

## మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి





**(షణ్ముఖ వెలుగు, కొండపి, మే 20)**

పేదలను ఆర్థికంగా ఆదుకోవలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎం ఆర్ఎఫ్) కి ఎక్కువ మొత్తం లో నిధులను కేటాయిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి చెప్పారు. బుధవారం సాయంత్రం తూర్పు నాయుడుపాలెం లోని ఆయన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బుధవారం కొండేపి నియోజకవర్గంలోని 35 మంది లబ్ధిదారులకు సుమారు 19 లక్షల 43 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 1764 మంది లబ్ధిదారులకు 14 కోట్ల 29 లక్షల 37 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. ఎన్.టి.ఆర్ వైద్య సేవ అందించటం తోపాటు సంజీవిని డిజిటల్ హెల్త్ ద్వారా వారికి ఏమన్నా ప్రమాదాలు ఉన్న వారిని అలెర్ట్ చేసి ఎక్కువ మంది ప్రాణాలు కాపాడేదానికి ముఖ్యమంత్రి గారు దేశం లోని ఒక గొప్ప ప్రాజెక్ట్ ను తీసుకొచ్చినట్లు మంత్రి అన్నారు. మెరుగైన ఆరోగ్యం రాష్ట్ర ప్రజలందరికీ అందించాలనే ఉద్దేశ్యంతో బిల్గెట్స్ సహాకారం తీసుకొస్తున్నందుకు ముఖ్యమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు వైద్య అవసరాలకు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని, వారికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందిస్తున్నారని చెప్పారు.